క్లుప్తంగా

బూరుగడ్డ ఆలయంలో సీనియర్ సివిల్ జడ్జి పూజలు



జడ్జి రాధాకృష్ణన్ చౌహాన్‌ను సత్కరిస్తున్న ఆలయ ఈఓ, పూజారులు, ధర్మకర్తలు

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డ క్షేత్రంలోని శ్రీ ఆదివరహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణన్ చౌహాన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారులు ఆయనకు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు హరీష్‌కుమారాచార్యులు, శ్రీనివాసాచార్యులు, హైకోర్టు మాజీ జీపీ సాయి చక్రవర్తి, ఎక్స్‌ప్రెస్ రైల్వేగార్డ్ పీఎల్‌నాయక్, ఆలయ చైర్మన్ గురవయ్య, ఈఓ లక్ష్మణరావు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన వారాహి అమ్మవారి విగ్రహం

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో శనివారం వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రవీందర్‌నాయక్, ఆలయ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, కొణతం చిన వెంకట్‌రెడ్డి, నాగండ్ల శ్రీధర్, సూరిబాబు, రాచకొండ రాంమోహన్‌రావు, కొణతం కృష్ణారెడ్డి, గణేష్‌రెడ్డి, వీరయ్య తదితరులు ఉన్నారు.

సౌత్ జోన్ కబడ్డీ టోర్నమెంట్‌కు ఎంపిక



సౌత్‌జోన్ కబడ్డీ టోర్నమెంట్‌కు ఎంపికైన విద్యార్థులు

మఠంపల్లి : సౌత్ జోన్ కబడ్డీ టోర్నమెంట్‌కు మండల కేంద్రానికి చెందిన డిగ్రీ విద్యార్థులు ముక్కలపల్లి గురుమూర్తి, మంగళపల్లి మహేష్‌బాబు, దేశబోయిన అనిల్‌లు ఎంపికైనట్లు శనివారం కబడ్డీ కోచ్, పీఈటీ సతీష్ తెలిపారు. నల్లొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఈనెల 17న జరిగిన కబడ్డీ పోటీల్లో పాల్గొన్న వీరు ప్రతిభ కనబరిచి అక్టోబర్ 4 నుంచి 7వరకు కర్ణాటకలోని రాణిచెన్నమ్మ యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ కబడ్డీ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, పీఈటీని విద్యార్థులను అభినందించారు.

నరేందర్ గౌడ్‌కు డాక్టరేట్



హుజూర్‌నగర్ : పట్టణానికి సోమగాని నరేందర్‌గౌడ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింత గణేష్ పర్యవేక్షణలో సోషియాలజీ విభాగంలో సామాజిక తెలంగాణ, పీపుల్స్ ఆస్పిరేషన్స్, పొలిటికల్ పాజిబిలిటీస్ అండ్ హింద్రాన్సెస్ – ఏ సోషియోలాజికల్ స్టడీ ఆఫ్ నల్లగొండ డిస్ట్రిక్ట్ అనే అంశంలో పరిశోధన చేసి పీహెచ్‌డీ పూర్తిచేసినందుకు డాక్టరేట్ ప్రకటించినట్లు శనివారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

డ్రగ్స్, గంజాయితో సమాజానికి తీవ్ర నష్టం



హుజూర్‌నగర్‌కు చేరిన బైక్ యాత్ర

హుజూర్‌నగర్ : డ్రగ్స్, గంజాయితో సమాజానికి తీవ్ర నష్టం కలుగుతుందని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. డ్రగ్స్, గంజాయి వినియోగం పై కలిగే అనర్థాలను తెలియజేస్తూ ఆయన చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బైక్ యాత్ర శనివారం హుజూర్‌నగర్ చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో మార్పు తీసుకురావడానికి బైక్ యాత్ర చేపట్టినట్లు చెప్పారు.

జాతుల మధ్య విద్వేషాలు రెచ్చగొడితే సహించేది లేదు

హుజూర్‌నగర్ : జాతుల మధ్య విద్వేషాలు రెచ్చగొడితే సహించేది లేదని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్, జీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు నగేష్ రాథోడ్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో లంబాడ గిరిజన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలనడం అవివేకమైన చర్య అని అన్నారు. వెంకటేశ్వర్లు, జగన్, కృష్ణ, వెంకటాద్రి, వెంకట్రాం, డాక్టర్ జిలేంద్రుడు, నాగరాజు, డాక్టర్ మోహన్‌రావు, చందు, నరసింహ, లక్ష్మణ్, రాజు, నాగు, భరత్, పద్మ, హేమ్లు, శీను, సైదా, రాజశేఖర్, కోట, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

స్వాతంత్య్ర సమరయోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షినెట్‌వర్క్



హుజూర్‌నగర్ : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



నడిగూడెం : కొండా లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ మల్సూర్, సిబ్బంది



చిలుకూరు : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు



నేరేడుచర్లలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్మశాలీలు



కోదాడ: కొండా లక్ష్మణ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గరిడేపల్లిలో నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

యూరియా కోసం రైతుల తిప్పలు



రైతు వేదిక వద్ద బారులుదీరిన రైతులు

నడిగూడెం : మండల కేంద్రంలోని సహకార సంఘానికి 444 బస్తాల యూరియా వచ్చిందని రైతులకు సమాచారం తెలియడంతో శనివారం ఉదయం 7 గంటల నుంచే రైతులు స్థానిక రైతు వేదిక వద్ద టోకెన్ల కోసం బారులుదీరారు. దీంతో మండల ఇన్‌చార్జి ఏఓ ఎస్.పిచ్చయ్య, ఎస్‌ఐ గందమళ్ల అజయ్‌కుమార్ సమక్షంలో టోకెన్లు అందించి ఒక్కో రైతుకు 1 నుంచి 2 బస్తాల యూరియా పంపిణీ చేశారు. పలువురు రైతులకు యూరియా అందకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

ప్రభుత్వ పెన్షనర్ల జన్మదిన వేడుకలు



ప్రభుత్వ పెన్షనర్లను సన్మానిస్తున్న డాక్టర్ పెంటయ్య, తదితరులు

హుజూర్‌నగర్ : ప్లాస్టిక్ వ్యర్థాలతో పశువుల ప్రాణాలకు ముప్పు ఉందని కోదాడ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో నిర్వహించిన పలువురి పెన్షనర్ల జన్మదిన వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై వారిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పశు సంతతిని రక్షించకపోతే మానవుడికి మనుగడ లేదని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించడానికి పలు సంస్థలతో పశుసంవర్ధక శాఖ చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. కోదాడ ప్రాంతంలో దాతల సహకారంతో ప్రయోగాత్మకంగా తాము రూపకల్పన చేసిన ప్రయోగంతో పాల ఉత్పత్తి అదనంగా పెరిగిందని అన్నారు. స్థానిక ఎముకల ఆసుపత్రుల్లో వాడగా మిగిలిన పరికరాలను ఉపయోగించి పశువులకు చికిత్స చేస్తున్నట్లు పెంటయ్య తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు చెన్న సోమయ్య, నాయకులు అంకతి అప్పయ్య, మొయినుద్దీన్, ఎస్.వెంకటేశ్వరరావు, ఎంఎస్ఎన్ రాజు, కేవీఎస్ మూర్తి, టి.ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మయ్య, ఎం.మధుసూదన్, ఎల్.సత్యనారాయణ, జె. వెంకటేశ్వర్లు, రాధాదుర్గ, తెరిసా, చెన్నా సైదులు, మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రామకృష్ణ ఆశయ సాధనకు కృషిచేయాలి

మఠంపల్లి : మండల కేంద్రంలో సీపీఐ సీనియర్ నాయకుడు దాశరథి రామకృష్ణ శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు రామకృష్ణ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామకృష్ణ ఆశయసాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రామకృష్ణ అంత్యక్రియలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దూళిపాళ, ధనుంజయనాయుడు, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, మల్లీశ్వరి, మండల కార్యదర్శి పున్నయ్య, చాంద్, జలాలుద్దీన్, చిన్న జాన్, మట్టయ్య, రామయ్య, వెంకటేశ్వర్లు, సాంబ, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు హర్షణీయం

మునగాల : స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీఓ నంబర్ 9ను విడుదల చేయడాన్ని బీసీ సంఘాలు హర్షిస్తున్నాయని బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్కారావు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ తెలిపారు. శనివారం మండలంలోని బరాఖత్‌గూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్. కృష్ణయ్య 40 ఏళ్లుగా బీసీ హక్కుల కోసం పోరాడారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అక్కినపల్లి ఉపేందర్, బడేటి సత్యం, మండవ లింగయ్య, హసన్ హుజుర్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ ప్రకటనపై హర్షం

హుజూర్‌నగర్ : బీసీ రిజర్వేషన్లు ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జీఓ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు బి.గోవిందరావు, అంజియాదవ్, రాయల వెంకటేశ్వర్లు, నరసింహచారి, ఆర్.ఇందిర, కె.వెంకటేశ్వరరావు, అశోక్, శేఖర్, హనీఫ్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, లలిత, సీతమ్మ, వినోద్, నాగ శ్రీనివాసరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ మహిళలకు చీరల పంపిణీ

హుజూర్‌నగర్ : శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి తిరునక్షత్రం సందర్భంగా శనివారం స్థానిక రామాలయంలో వికాస తరంగిణి హుజూర్‌నగర్ వారి ఆధ్వర్యంలో దాతలు ప్రశాంతి శరత్, రాజ్యలక్ష్మీదుర్గాప్రసాద్, కొత్తా కళావతి, చేపూరి నరసింహారావు మరికొంత మంది సౌజన్యంతో నిరుపేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు కొత్తా కళావతి, సభ్యులు స్వామి కళావతి, కలకుంట్ల మాధవి, వంకాయల పద్మ, గన్నె భారతమ్మ, బి.ఇందిర, ఆరేటి లక్ష్మి, వెన్న పద్మ, ఉమ, విజయ, ఈశ్వరమ్మ, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనలో ఒకరిపై కేసు నమోదు

నడిగూడెం : దాడి ఘటనలో ఒకరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నడిగూడెం ఎస్‌ఐ గందమళ్ల అజయ్ కుమార్ తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని నారాయణపురంలో రహదారి విస్తరణ విషయంలో ఈ నెల 25న అదే గ్రామానికి చెందిన మంచికంటి వెంకటరెడ్డి, అట్టూరి నాగేందర్‌రెడ్డి మధ్య ఘర్షణ జరిగింది. ఈ వివాదంలో అట్టూరి నాగేందర్‌రెడ్డిపై మంచికంటి వెంకటరెడ్డి దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించాడని శనివారం బాధితుడు నాగేందర్‌రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు వెంకటరెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు రేబీస్ నివారణ టీకాల పంపిణీ

కోదాడరూరల్ : ప్రపంచ రేబీస్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో ఆదివారం రేబీస్ వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుక్కలు, పిల్లుల యజమానులు తమ పెంపుడు జంతువులను తీసుకొచ్చి టీకాలు వేయించుకోవాలని తెలిపారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక దసరా పండుగ



అమ్మవారి వేషధారణలో విద్యార్థులు

కోదాడరూరల్ : సంస్కృతి, సంప్రదాయలకు బతుకమ్మ, దసరా పండుగలు ప్రతీకలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, టీపీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణ పరిధిలోని సనా ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ, ముందస్తు దసరా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారి వేషధారణలో నృత్యాలు చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నవమన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

లంబాడీలను తొలగించాలనే కుట్ర విరమించుకోవాలి

మఠంపల్లి : లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనడం రాజ్యాంగ విరుద్ధమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని గిరిజన పొలిటికల్ జేఏసీ నాయకులు అన్నారు. శనివారం మఠంపల్లిలో వారు సమావేశమై మాట్లాడారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేందుకు సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేస్తున్న కుట్ర విరమించుకోవాలని అన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు పాండునాయక్, భిక్షంనాయక్, చందర్‌రావునాయక్, బాలునాయక్,రంగానాయక్, గోవిందునాయక్, నాగేశ్వరరావునాయక్, వందునాయక్, పాల్గొన్నారు.

లలితా త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు



హుజూర్‌నగర్ : అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకుడు



కోదాడ : 13వ వార్డులో అమ్మవారి మండపం వద్ద కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



గరిడేపల్లి : కీతవారిగూడెంలో కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్లు ఖరారు

కోదాడరూరల్ : మండలంలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లను శనివారం ఆర్డీఓ కార్యాలయంలో అధికారులు వెల్లడించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు బీసీ జనరల్‌కు కేటాయించబడ్డాయి. సర్పంచ్ స్థానాల్లో రిజర్వేషన్లు.. అడ్లూరు (బీసీ మహిళ), అల్వాలపురం (బీసీ జనరల్), బీక్యాతండా (ఓసీ జనరల్), చిమిర్యాల (ఓసీ జనరల్), దోరకుంట (బీసీ జనరల్), గణపవరం (ఎస్సీ మహిళ), గుడిబండ (ఎస్సీ జనరల్), కాపుగల్లు (బీసీ జనరల్) కూచిపూడి (ఓసీ జనరల్), కూచిపూడితండా (ఎస్టీ జనరల్), మంగళితండా (ఓసీ జనరల్), నల్లబంగూడెం (బీసీ జనరల్), రామలక్ష్మీపురం (ఓసీ మహిళ), రెడ్లకుంట (ఎస్సీ జనరల్), తొగర్రాయి (బీసీ మహిళ), ఎర్రవరం (బీసీ మహిళ)కు కేటాయించారు.

ఎంపీటీసీ స్థానాల్లో ఇలా..

చిమిర్యాల (ఎస్టీ జనరల్), దోరకుంట (ఓసీ జనరల్) గణపవరం (బీసీ జనరల్), గుడిబండ (ఎస్సీ మహిళ), కాపుగల్లు -1 (ఓసీ జనరల్, కాపుగల్లు- 2 (ఎస్సీ జనరల్) కూచిపూడి (బీసీ జనరల్), నల్లబండగూడెం (బీసీ మహిళ), రెడ్లకుంట (బీసీ మహిళ), తొగర్రాయి (బీసీ జనరల్), యర్రవరం (జనరల్ మహిళ)గా రిజర్వేషన్లు ప్రకటించారు.

నేరేడుచర్ల మండలంలో

నేరేడుచర్ల : మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లను శనివారం ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి ప్రకటించారు. బక్కయ్యగూడెం (జనరల్ మహిళ), బొడలదిన్న (బీసీ మహిళ), బూర్గులతండా (ఎస్టీ జనరల్), చిల్లెపల్లి (జనరల్ మహిళ), దాచారం (ఎస్సీ జనరల్), దిర్శించర్ల (బీసీ మహిళ), పత్తేపురం(బీసీ మహిళ), జానలదిన్న (ఎస్సీ మహిళ), కల్లూరు (బీసీ మహిళ), మేడారం (జనరల్), ముకుందాపురం (ఎస్సీ జనరల్), పెంచికల్‌దిన్న (ఎస్సీ జనరల్), పుల్లంబండతండా (జనరల్), రోడ్లవారిగూడెం(ఎస్టీ మహిళ), సోమారం (బీసీ జనరల్), వైకుంఠాపురం (ఎస్సీ మహిళ), ఎల్లారం (బీసీ జనరల్), లాల్‌లక్ష్మీపురం (ఎస్సీ జనరల్), కందులవారిగూడెం (బీసీ మహిళ) గా రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎంపీడీఓ తెలిపారు.

ఎంపీటీసీ రిజర్వేషన్లు ఇలా..

నేరేడుచర్ల ఎంపీపీ (బీసీ జనరల్), జెడ్పీటీసీ (బీసీ మహిళ) రిజర్వేషన్లు కాగ, ఎంపీటీసీ స్థానాల్లో పెంచికల్‌దిన్న (ఎస్సీ మహిళ), సోమారం (ఎస్సీ జనరల్), దిర్శించర్ల (బీసీ మహిళ), దాచారం (బీసీ జనరల్), కల్లూరు (బీసీ జనరల్), చిల్లేపల్లి (జనరల్), మేడారం (జనరల్ మహిళ)గా ఖరారు చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

మేళ్లచెరువు మండలంలో..

మేళ్లచెరువు : మండలంలోని 16 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాల్లో 4 ఎస్టీ, 6 బీసీ, 4 జనరల్, 2 ఎస్సీ రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈమేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వివరాలు ప్రకటించారు. రామాంజనేయతండా (ఎస్టీ జనరల్), దుబ్బతండా (ఎస్టీ జనరల్), హేమ్లాతండా (ఎస్టీ మహిళ), జగ్గతండా (ఎస్టీ జనరల్), రామాపురం (ఎస్సీ మహిళ), వేపలమాధవరం (ఎస్సీ జనరల్), కందిబండ (బీసీ మహిళ), మేళ్లచెరువు (బీసీ మహిళ), నల్లబండగూడెం (బీసీ జనరల్), రేవూరు (బీసీ జనరల్), వెల్లటూరు (బీసీ మహిళ), వెంకట్రామాపురం (బీసీ జనరల్), కప్పలకుంటతండా (ఓసీ జనరల్), మంగళికుంటతండా (ఓసీ మహిళ), యర్రగట్టుతండా (ఓసీ జనరల్), యతిరాజపురం తండా (ఓసీ మహిళ)గా ప్రకటించారు.

చింతలపాలెం మండలంలో..

చింతలపాలెం మండలంలో సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లను శనివారం ఎంపీడీఓ వెల్లడించారు. కొత్తగూడెం (ఎస్టీ జనరల్), నక్కగూడెం (ఎస్టీ మహిళ), రేబల్లె (ఎస్సీ మహిళ), వజినేపల్లి (ఎస్సీ జనరల్), దొండపాడు (బీసీ జనరల్), చింత్రియాల (బీసీ జనరల్), గుడిమల్కాపురం (బీసీ జనరల్), తమ్మవరం (బీసీ మహిళ), అడ్లూరు (బీసీ మహిళ), పులిచింతల ప్రాజెక్టు కాలనీ (బీసీ మహిళ), చింతలపాలెం (జనరల్) గాంధీనగర్ తండా (జనరల్ మహిళ), కిష్టాపురం (జనరల్) పీక్లానాయక్‌తండా (జనరల్) శోభనాద్రిగూడెం (జనరల్ మహిళ, యర్రకుంటతండా ఎస్టీ (జనరల్)గా ఖరారు చేశారు.

అనంతగిరి మండలంలో..

అనంతగిరి : మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లను ఎన్నికల అధికారులు శనివారం విడుదల చేశారు. జెడ్పీటీసీ, 9 ఎంపీటీసీలు, 20 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు గాను రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. జెడ్పీటీసీ(ఎస్సీ జనరల్), ఎంపీపీ (ఎస్సీ జనరల్), కాగా ఎంపీటీసీలు.. అమీనాబాద్ (బీసీ మహిళ), అనంతగిరి (బీసీ మహిళ), పాలవరం (ఎస్టీ జనరల్), ఖానాపురం (ఎస్సీ మహిళ), మొగలాయికోట(జనరల్), శాంతినగర్ (బీసీ మహిళ), త్రిపురవరం (ఎస్సీ జనరల్), వాయిలసింగారం (ఎస్టీ మహిళ), గోండ్రియాల (బీసీ జనరల్)లు కాగా గ్రామపంచాయతీ రిజర్వేషన్లు.. కొత్తగూడెం (ఎస్టీ జనరల్), వసంతాపురం (ఎస్టీ మహిళ), అజ్మీరతండా (ఎస్టీ జనరల్), పాతగోల్‌తండా (ఎస్టీ మహిళ), పాలారవరం తండా (ఎస్టీ జనరల్), గోండ్రియాల (ఎస్సీ జనరల్), త్రిపురవరం (ఎస్సీ జనరల్), వాయిలసింగారం (ఎస్సీ మహిళ), అనంతగిరి (ఎస్సీ మహిళ), ఖానాపురం (బీసీ మహిళ), కిష్టాపురం (బీసీ జనరల్), లక్కవరం (బీసీ మహిళ), చనుపల్లి(బీసీ జనరల్), శాంతినగర్ (బీసీ జనరల్), వెంకట్రాంపురం (బీసీ జనరల్), మొగలాయికోట(బీసీ మహిళ), అమీనాబాద్(జనరల్ మహిళ), బొజ్జగూడెంతండా (జనరల్ మహిళ), కొత్తగోల్‌తండా(జనరల్), పాలారం(జనరల్)గా రిజర్వేషన్లు కేటాయించారు.

నడిగూడెం మండలంలో ఎంపీటీసీ రిజర్వేషన్లు

నడిగూడెం : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల ప్రత్యేక అధికారి వి.సతీష్ కుమార్, ఎంపీడీఓ ఎల్.మల్సూర్, ఎస్‌ఐ గందమళ్ల అజయ్ కుమార్, ఎంపీఓ విజయకుమారి ఆధ్వర్యంలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో 8 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లను ప్రకటించారు. నడిగూడెం (జనరల్), బృందావనపురం (బీసీ), కరివిరాల (ఎస్సీ జనరల్), కాగితరామచంద్రాపురం (బీసీ జనరల్), సిరిపురం (జనరల్), వల్లాపురం (బీసీ జనరల్), రామాపురం (జనరల్), రత్నవరం (ఎస్సీ మహిళ) ఖరారు చేశారు. కాగా ఎంపీపీ(బీసీ మహిళ), జెడ్పీటీసీ (బీసీ జనరల్)కు కేటాయించారు.

చిలుకూరు మండలంలో..

చిలుకూరు : మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల స్థానాల్లో మహిళలకు లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు రెండు కూడా జనరల్‌కే ఖరారైనట్లు తెలిపారు. సర్పంచ్ స్థానాల్లో ఆచార్యులగూడెం(ఎస్సీ), ఆర్లెగూడెం (జనరల్), బేతవోలు (బీసీ), చెన్నారిగూడెం (ఎస్సీ మహిళ), చిలుకూరు(బీసీ), దూదియాతండా(జనరల్), జానకీనగర్ (జనరల్ మహిళ), జెర్రిపోతులగూడెం (ఎస్టీ మహిళ), కొమ్ముబండ తండా (ఎస్టీ), కొండాపురం (ఎస్సీ), మాధవగూడెం (బీసీ మహిళ), నారాయణపురం (బీసీ మహిళ), పోలేనిగూడెం (బీసీ), రామాపురం (బీసీ), రామ్‌చంద్రానగర్ (జనరల్ మహిళ), సీత్లాతండా (జనరల్), సీతారాంపురం (బీసీ మహిళ)కు రిజర్వేషన్లు కేటాయించారు.



నేరేడుచర్ల : రిజర్వేషన్లను ప్రకటిస్తున్న ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి

ఎంపీటీసీ స్థానాల్లో ఇలా..

ఆర్లెగూడెం (జనరల్), బేతవోలు-1 (బీసీ), బేతవోలు-2 (జనరల్), చెన్నారిగూడెం(ఎస్సీ మహిళ), చిలుకూరు-1(బీసీ మహిళ), చిలుకూరు-2 (బీసీ), దూదియాతండా(జనరల్ మహిళ), జెర్రిపోతులగూడెం (ఎస్టీ), కొండాపురం (బీసీ), నారాయణపురం(బీసీ మహిళ), రామాపురం(ఎస్సీ)కి రిజర్వేషన్లు కేటాయించారు.

మునగాల మండలంలో..

మునగాల : మండల వ్యాప్తంగా 22 గ్రామపంచాయతీలు, 13 ఎంపీటీసీ స్థానాలకు అధికారులు రిజర్వేషన్ల జాబితాను శనివారం ప్రకటించారు. మునగాల ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయ్యాయి. గ్రామపంచాయితీలకు సంబంధించి రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. మునగాల (జనరల్ మహిళ), ఈదులవాగు తండా(జనరల్), నేలమర్రి (ఎస్సీ మహిళ), మాధవరం(బీసీ జనరల్), వెంకట్రాంపురం (ఎస్సీ జనరల్), తాడువాయి (బీసీ మహిళ), విజయరాఘవపురం (బీసీ జనరల్), రేపాల(బీసీ జనరల్), సీతానగరం(ఎస్టీ జనరల్), నరసింహులగూడెం (బీసీ జనరల్), జగన్నాధపురం (బీసీ మహిళ), కలకోవ(జనరల్), నారాయణగూడెం (ఎస్సీ మహిళ), కృష్ణానగర్ (జనరల్ మహిళ), బరాఖత్‌గూడెం (బీసీ మహిళ), గణపవరం (బీసీ జనరల్), తిమ్మారెడ్డిగూడెం (ఎస్సీ జనరల్), కొక్కిరేణి (బీసీ మహిళ), ముకుందాపురం (ఎస్సీ జనరల్), ఆకుపాముల, నర్సింహాపురం(జనరల్), కోదండరామాపురం (జనరల్ మహిళ)కు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 13 ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఈ విధంగా ఖరారయ్యాయి. మునగాల- 1(ఎస్సీ జనరల్), మునగాల- 2 (బీసీ మహిళ), తాడువాయి (ఎస్టీ జనరల్), నర్సింహులగూడెం(బీసీ జనరల్), రేపాల (బీసీ మహిళ), కలకోవ (జనరల్), కొక్కిరేణి (ఎస్సీ మహిళ), మాధవరం (బీసీ మహిళ), నారాయణగూడెం(జనరల్), బరాఖత్‌గూడెం (ఎస్సీ జనరల్), ముకుందాపురం (బీసీ జనరల్), ఆకుపాముల(జనరల్ మహిళ), నేలమర్రి (బీసీ జనరల్)కు ఖరారయ్యాయి.